నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

కోరుట్ల: బహ్రెయిన్‌లో బీఆర్ఎస్ శాఖ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు సంబంధించిన బుక్ లెట్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, తదితరులు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మారుతీనగర్, సెప్టెంబర్ 18 : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల స్పష్టం చేశారు. మెట్‌పల్లి పట్టణంలో బుధవారం ఆయన 46 మంది లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి రూ.46,05,336 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కాలనీల్లో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే నేరుగా తనకు సమాచారం అందించాలని, సంబంధిత అధికారులు స్పందించకుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. చైతన్యనగర్‌లో ఓ హోటల్ వద్ద కాలనీవాసులను ఆప్యాయంగా పలుకరిస్తూ, టిఫిన్ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 9వ వార్డులో ఇటీవల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్దుల్ రబ్, రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగి గట్ల రమేశ్ దంపతులను శాలువాలతో సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖరరావు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ శ్రేణులు మొరపు తేజ, మహేశ్, రవి, శ్యామ్, బీఆర్ఎస్వై నేత ఒజ్జెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

కోరుట్ల, సెప్టెంబర్ 18: బహ్రెయిన్‌లో ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మెట్‌పల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కోరుట్లకు చెందిన బీఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ అధ్యక్షుడు రాధారపు సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ శాఖ 12వ వార్షికోత్సవం సందర్భంగా ప్రచురించిన పార్టీ సామాజిక సేవా కార్యక్రమాల బుక్‌లెట్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహ్రెయిన్‌లో మృతి చెందిన తెలంగాణవాసుల కుటుంబాలకు ఆర్థిక చేయూత, అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగువారికి సహాయ సహకారాలు అందిస్తున్న తీరును ప్రశంసిస్తూ సతీశ్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రావు, మారు సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలపై కక్ష సాధింపు సరికాదు

- పెగడపల్లి సహకార సంఘం చైర్మన్ ఓరుగంటి రమణారావు

పెగడపల్లి, సెప్టెంబర్ 18: ప్రాథమిక సహకార సంఘాలపై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని పెగడపల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఓరుగంటి రమణారావు ఆరోపించారు. మండల కేంద్రంలోని సహకార సంఘ భవనంలో బుధవారం ఆయన అధ్యక్షతన పాలక వర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో కేవలం బీఆర్ఎస్ నాయకులు చైర్మన్లుగా ఉన్న పెగడపల్లి, నంచర్ల, గొల్లపల్లి, ధర్మపురి, జైన, తిమ్మాపూర్ ప్రాథమిక సహకార సంఘాలపై 52 (1) విచారణ చేపట్టాలని సహకార శాఖ అధికారులను ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ఆదేశించారని, ఇది ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. తమ సంఘాల్లో ఎలాంటి అవినీతి జరుగలేదని స్పష్టం చేశారు. త్వరలోనే సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.2.50 కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో సంఘం కార్యదర్శి తడ్కమడ్ల గోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు సుమలత, సత్తిరెడ్డి, మల్లేశం, సధీర్, శ్రీనివాస్, గోపాల్‌రావు, ఎల్లయ్య, శ్రీనివాస్, హరిలాల్‌నాయక్, విండో సిబ్బంది అనిల్, హైమద్, అంజయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 18: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా అత్యుత్తమ వయోవృద్ధులు, నిరుపేద సీనియర్ సిటిజన్స్‌కు విశిష్ట సేవలందించడంలో నిమగ్నమైన అర్హులైన సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి నరేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెబ్ సైట్ www.wdsc.telangana.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 96523 94751, 040-24559 0480లో సంప్రదించాలని సూచించారు.

పెన్షనర్ల ఆశలన్నీ కేబినెట్ పైనే

జగిత్యాల టవర్ సర్కిల్, సెప్టెంబర్ 18: ఈనెల 20న జరిగే కేబినేట్ మీటింగ్ పైనే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు బొల్లం విజయ్, గౌరిశెట్టి విశ్వనాథం, హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, పబ్బా శివానందం, విఠల్, సత్యనారాయణ, దేవేందర్ రావు, నారాయణ, మధుసూదన్ రావు, ప్రసాద్, మురళీధర్, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడి మృతి

ధర్మపురి, సెప్టెంబర్18: బుగ్గారం మండలం వెల్గొండ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి తోపారపు సునీల్(26) అనే యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్నసిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామానికి చెందిన సునీల్ భార్య ఇద్దరు పిల్లలతో తన అత్తగారి గ్రామమైన వెల్గొండలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే బుధవారం సాయంత్రం బహిర్భూమికని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాకపోయే సరికి కుటుంబసభ్యులు గ్రామంలో వెతికారు. కాగా, గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో పడి మృతి చెంది ఉన్నట్లు గ్రామానికి చెందిన కొందరు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించగా, మృతదేహాన్ని బయటకు తీయించి పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

గణేశ్ విగ్రహాల నిమజ్జనం వివరాలు అధికారులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ బీ సత్యప్రసాద్

జగిత్యాల, సెప్టెంబర్ 18: గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఆయన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల్లో ప్రచురించిన ఓటర్ల జాబితాలపై ఈనెల 21 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి, తుది ఓటరు జాబితాలను ఈనెల 28న గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శిస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఓటరు జాబితాలపై అవగాహన పెంచుకొని, ఏమైనా అభ్యంతరాలుంటే గ్రామ పంచాయతీలో కాని, మండల పరిషత్ కార్యాలయంలో కాని తెలుపాలన్నారు. సమావేశంలో డీపీవో రఘువరన్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్

జిల్లా కేంద్రంలోని చింతకుంట చెరువు వద్ద గణేశ్ నిమజ్జన కార్యక్రమాన్ని కలెక్టర్ బీ సత్యప్రసాద్ బుధవారం ఉదయం ఆర్డీవో మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు. నిమజ్జనం చేసిన విగ్రహాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

మల్లాపూర్: మల్లాపూర్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అధికారులు

పోషకాహారంపై అవగాహన

కోరుట్ల, సెప్టెంబర్ 18: పట్టణంలోని 27వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులకు అన్న ప్రాసన, గర్భిణులకు సీమంతం చేశారు. పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమలత, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, రాజేశ్వరి, పావని, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్/కొడిమ్యాల, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో మణెమ్మ, తహసీల్దార్ వీర్‌సింగ్, ఇన్‌చార్జి ఎంపీడీవో జగదీశ్, దేవరాజ్, సూపర్‌వైజర్ శంకరమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాల మండలం హిమ్మత్‌రావుపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి, తహసీల్దార్ రమేశ్, పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ మధు, వైద్యురాలు పరమేశ్వరి, సూపర్‌వైజర్లు ఉమ, సుధారాణి, మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడమే లక్ష్యం

జగిత్యాల, సెప్టెంబర్ 18: వినియోగదారులకు నాణ్యమైన సేవలందించడమే లక్ష్యంగా టీజీఎన్‌పీడీసీఎల్ కొత్త యాప్‌ను రూపొందించినట్లు జిల్లా విద్యుత్ అధికారి సాలియానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 19 ఫీచర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఏదైనా సంఘటన జరిగితే జీపీఎస్ లొకేషన్ ద్వారా వినియోగదారుడి ఫోన్‌లోని కెమెరా ద్వారా ఫొటో తీసి పంపవచ్చని తెలిపారు. తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుందని, వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 18004250028, 1912లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల రూరల్/రాయికల్, సెప్టెంబర్18: అంతర్గాం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు సింగు సత్తయ్య బుధవారం పేర్కొన్నారు. విద్యార్థులు పూజ, కీర్తన, ఇందు, అశ్విని, వైశాలి, శకణ్య, కీర్తన, స్వామి, దీపిక, హర్షవర్ధన్, మనోజ్, శ్రీహర్ష, తిరుమలేశ్, స్వామిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చీటి భూపతిరావు, బాలె సరోజ, ఎర్రోజు అనిత, మాడ రజినీకాంత్ రెడ్డి, రాజేందర్, ఎండీ ఫక్రుద్దీన్, స్వామి, కొండపలుకుల కోటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, రాయికల్ మండలం అల్లీపూర్ పాఠశాల విద్యార్థులు శేషిప్రియ, షర్మిల, చైత్ర, నితీశ, సంజన, మాధురి, వర్షవర్ధిని, మనోజ్, విశ్వేశ్, గోవర్ధన్, రిశ్వంత్, కామార్, అనూష, శిరీష, శ్రీనిధి, శేషిప్రియ, మనోజ్‌ను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

కోరుట్ల, సెప్టెంబర్ 18: పట్టణానికి చెందిన టీజీఎంఆర్ఎస్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాళ్లు శంకర్, బండి బాబు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను బుధవారం ప్రిన్సిపాళ్లతో పాటు వైస్ ప్రిన్సిపాళ్లు సుధాకర్, మానస, పీడీ సంజయ్, పీఈటీ రాజేశ్ అభినందించారు.

మల్యాల మండలంలో ఎమ్మెల్యే పర్యటన

మాజీ ఎంపీటీసీ మరాఠి సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల, సెప్టెంబర్ 18: మల్యాల మండలం తక్కళ్లపల్లి, మల్యాల, కొండగట్టు దిగువన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించారు. తక్కళ్లపల్లిలో ప్రభుత్వ పాఠశాలలు, మానాల- తక్కళ్లపల్లి రోడ్డులో వర్షానికి దెబ్బతిన్న కల్వర్టులను పరిశీలించారు. అనంతరం మల్యాల మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొండగట్టు దిగువన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తక్కళ్లపల్లి మాజీ ఎంపీటీసీ మరాఠి సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా, వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, దారం ఆదిరెడ్డి, ఆనందరెడ్డి, మ్యాక లక్ష్మణ్, వొల్లాల మల్లేశం గౌడ్, మనోజ్‌గౌడ్, నల్ల తిరుపతిరెడ్డి, నేరెళ్ల సతీశ్‌రెడి, లక్ష్మణాచారి, హరినాథ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

జగిత్యాల, సెప్టెంబర్ 18: పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్లకు సంబంధించిన బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేతనం రూ.10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డికి బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఇందూరి సులోచన, సరిత, రాజేశ్వరీ, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవతా సప్తాహం

ధర్మపురి, సెప్టెంబర్ 18: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వరాలయంలో నిర్వహిస్తున్న భాగవతా సప్తాహం కార్యక్రమం బుధవారంతో ముగిసింది. బ్రహ్మశ్రీ పాలెపు భరత్‌శర్మకు దేవస్థానం తరపున ఈవో సంకటాల శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ తదితరులున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 18: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. గుల్లపేట గ్రామంలో బుధవారం ఆయన పర్యటించి, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవిబాబు, కార్యదర్శి నయిమ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎంఏ అధ్యక్షుడిగా హేమంత్

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 18: ఐఎంఏ జగిత్యాల పట్టణాధ్యక్షుడిగా గూడూరు హేమంత్, ప్రధాన కార్యదర్శిగా ఆకుతోట శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కోటగిరి సుధీర్ కుమార్, మహిళా ప్రతినిధిగా వొద్నాల రజిత ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు తాటిపాముల సురేశ్ కుమార్, అజయ్ కుమార్ అభినందించారు.

జెండా ఆవిష్కరణ

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 17: ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు భీమ్‌రావు, డీఎస్పీ రఘుచందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరీఫ్ అలీఖాన్, ఏఆర్ ఇన్‌స్పెక్టర్లు కిరణ్, రామకృష్ణ, వేణు, పోలీస్ ప్రధాన కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు వివిధ పార్టీల నాయకులతో సమావేశం

సారంగాపూర్/రాయికల్/కొడిమ్యాల, సెప్టెంబర్ 18: సారంగాపూర్, బీర్‌పూర్, రాయికల్, కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయాల్లో ఓటరు జాబితాల్లో అభ్యంతరాలపై వివిధ పార్టీల నాయకులతో గురువారం ఉదయం 11గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవోలు సీహెచ్ గంగాధర్, లచ్చాలు, చిరంజీవి, స్వరూప బుధవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆయా పార్టీల నాయకులు హాజరు కావాలని కోరారు.

బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలి

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబర్ 18: జాతీయ రహదారి 63 విస్తరణలో కోల్పోతున్న భూములకు ప్రభుత్వం బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలని నిర్వాసిత రైతులు కోరారు. ఈమేరకు బుధవారం కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నిర్వాసిత రైతులు మారు మురళీధర్‌రెడ్డి, నాగులపెల్లి చిన్నగంగారెడ్డి, సార్ల రవి, నీలి గంగారెడ్డి, సార్ల శ్రీనివాస్, బడాల చిట్టి, సుర్కంటి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన వలసజీవి మృతదేహం

జగిత్యాల కలెక్టరేట్, సెప్టెంబర్ 18: జగిత్యాల పట్టణంలోని కటికెవాడకు చెందిన కొత్తకొండ సాయికృష్ణగౌడ్ (37) కువైట్‌లో నాలుగు రోజుల క్రితం మృతి చెందగా, బుధవారం మృతదేహం ఇంటికి చేరింది. దీంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. సాయికృష్ణగౌడ్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

వినాయకుడికి ఘన వీడ్కోలు

సారంగాపూర్, సెప్టెంబర్ 18: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను బుధవారం శోభాయాత్రగా తీసుకెళ్లి చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. సారంగాపూర్, బీర్‌పూర్ ఎస్ఐలు దత్తాద్రి, కుమారస్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల యూత్ సభ్యులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్ 18: ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ దవాఖానతో పాటు మాతాశిశు సంరక్షణ కేంద్రం వైద్యులతో బుధవారం ఆయన కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సూపరింటెండెంట్ రాములు, వైద్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

LOST

★ HUGO LYNCH, S/o. Harold Lynch, R/o. Hyderabad. Lost Original Regd Sale Deed No. 1644 of 2002. FIR Lost Certificate obtained from Police. If anyone finds, Call: 9849300201.
NT-333062

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

'స్వచ్ఛతా హీ సేవ'పై అవగాహన

కోరుట్ల, సెప్టెంబర్ 18: ఎఖీన్‌పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్-2 స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై విద్యార్థులకు మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అక్టోబర్ ఒకటి వరకు నిర్వహించే స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీరు మహేశ్, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/పెగడపల్లి, సెప్టెంబర్ 18: కోమటికొండాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవపై మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సరిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బొక్కూరి రాధిక, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మల్లాపూర్ మండలం కుస్తాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో జగదీశ్, ప్రధానోపాధ్యాయుడు సత్యం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, వీవోఏలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పెగడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు, ఆశ కార్యకర్తలు, కారోబార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కళాశాలకు వచ్చేలా చూడాలి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18: తల్లిదండ్రులు తమ పిల్లలు కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలని ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవ్ కోరారు. ఎర్దండి గ్రామంలో కళాశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను బుధవారం ఆయన కలిసి మాట్లాడారు. విద్యార్థుల హాజరుశాతం, యూనిట్ టెస్టుల్లో వచ్చిన మార్కులను వివరించారు. విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కథలాపూర్, సెప్టెంబర్ 18: మండల కేంద్రంతోపాటు తక్కళ్లపల్లి, సిరికొండ, బొమ్మెన గ్రామాల్లో పారిశుధ్య పనులను బుధవారం అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి పరిశీలించారు. తక్కళ్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం, కథలాపూర్ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్, కార్యదర్శులు నర్సారెడ్డి, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చండీ హోమం

మారుతీనగర్, సెప్టెంబర్ 18: పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో ఆలయ అధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం ఆధ్వర్యంలో బుధవారం చండీ హోమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్, శ్రీనివాస్, లవకుమార్, శివ, శేఖర్, రవికుమార్, అర్చకులు భాస్కరశర్మ, సాకేత్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

చికెన్ సెంటర్ తొలగించాలని నిరసన

కొడిమ్యాల, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని వివేకానందనగర్‌లో ప్రధాన రోడ్డును ఆనుకొని ఉన్న ఓ చికెన్ సెంటర్ నుంచి వచ్చే దుర్వాసనతో తాము ఇబ్బంది పడుతున్నామని బుధవారం కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. దీంతో చికెన్ సెంటర్ నిర్వాహకుడికి, కాలనీ వాసులకు మధ్య వాగ్వాదం జరిగింది. విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ అర్వ రాజు సిబ్బందితో వచ్చి చికెన్ సెంటర్‌ను మూసివేయించి, కాలనీ వాసులను అక్కడి నుంచి పంపించేశాడు. దీంతో గొడవ సద్దుమణిగింది.

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

మల్యాల, సెప్టెంబర్ 18: పౌర్ణమిని పురస్కరించుకొని కొండగట్టు చుట్టూ చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మారాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో బుధవారం గిరిప్రదక్షిణ చేశారు. కొండగట్టు దిగువన గల ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఘాట్‌రోడ్ మార్గం ద్వారా ఆలయానికి, అక్కడి నుంచి కొండచుట్టూ గల తోవల మీదుగా సుమారు 9 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగి కొండగట్టుకు చేరుకుంది. కార్యక్రమంలో సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్, హనుమాన్ భక్తులు, తదిరులు పాల్గొన్నారు.

వెల్గటూర్, సెప్టెంబర్ 18: కిషన్‌రావుపేటలోని నాగపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ స్వామి వారి చిత్రపటాన్ని పల్లకీలో ఉంచి గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం కిషన్‌రావుపేటకు చెందిన పూదరి స్వప్న-రమేశ్ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్, కోశాధికారి తరల్ల శివకుమార్, మాజీ చైర్మన్ కుమ్మరి వెంకటేశ్, అన్నమనేని గజేందర్‌రావు, గౌరి నారాయణ, సభ్యులు పూదరి శ్రీనివాస్, బక్కశెట్టి పోచన్న, నైనాల మల్లారెడ్డి, పాదం సురేశ్, హనుమంతు, సురేశ్, పిట్టల నాని, ఆదిత్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, వెల్గటూర్‌లోని రామభక్తాంజనేయ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బందెల లావణ్య-నరేశ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

రాయికల్, సెప్టెంబర్ 18: మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, మేదర కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం మండల మహేంద్ర మేదరి సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఇందూరు గంగాధర్, గైని లచ్చన్న, సిలివేరి సురేశ్, ఊరెడి లక్ష్మి, నర్సయ్య, ఇందూరి రాజు, ఊరెడి గంగాధర్, చిలువేరు చిన్నరాజు, శనిగరపు రాజ, నర్సయ్య, చందా రాజ నర్సయ్య, కనికరం రాజమణి, జమున లక్ష్మి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కొడిమ్యాల, సెప్టెంబర్ 18: నాచుపల్లి గ్రామానికి చెందిన కంకణాల శ్రీకాంత్, రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన మామిడి చంద్రయ్య ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల చొప్పున నగదు అందజేశారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, చిలువేరి నారాయణగౌడ్ , తదితరులున్నారు.

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

మేడిపల్లి/కథలాపూర్, సెప్టెంబర్ 18: మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, దుంపేట లక్ష్మీనర్సయ్య, మాలోతు లచ్చనాయక్, పుప్పాల కొమురయ్య, దాసరి గణేశ్, భూరం అరుణ్, బక్కూరి నరేశ్, చెక్కపల్లి సంజీవ్, బైరి అంజయ్య, పుల్లూరి దేవయ్య, చేపూరి నాగరాజు, నీరటి మల్లేశం, మాదం వినోద్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పైడిమల్ల గంగాధర్, కాయితి నాగరాజు, గోపిడి ధనుంజయ్‌రెడ్డి, వాకిటి రాజిరెడ్డి, వేముల కృష్ణ, గాజ ప్రభాకర్, పులి హరిప్రసాద్, కల్లెడ గంగాధర్, దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: పోరుమల్లలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేస్తున్న నాయకులు

సంపదవనాల పరిశీలన

కొడిమ్యాల, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సంపదవనాలు, చెప్యాలలో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్‌ను డీఆర్డీవో అదనపు పీడీ మదన్‌మోహన్ బుధవారం సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, ఎంపీవో వాసవి, ఏపీవో సతీశ్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సత్కారం

కథలాపూర్, సెప్టెంబర్ 18: కథలాపూర్ మండలం ఊట్‌పెల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మామిడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా ఉత్తమ అవార్డు అందుకోగా, బుధవారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 16 పాఠశాలల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు అర్జున్, వేణుగోపాల్, పరమేశ్వర్, నాయకులు ఏజీబీ గణేశ్, దేవయ్య, లక్ష్మీనారాయణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో శ్రమదానం

కొడిమ్యాల, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతి, జైపాల్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి. జయశీల, అనిల్, నర్సయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మోతే గ్రామంలో చోరీ

జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 18: మోతే గ్రామానికి దయల నాగరాజు ఇంట్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బీరువాను పగులగొట్టి, అందులో భద్రపరిచిన రూ. 25 వేల నగదు ఎత్తుకెళ్లారు. బాధితుడు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు.

కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు

జగిత్యాల టౌన్, సెప్టెంబరు 18: జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి జరిగిన గణేశ్ శోభాయాత్రలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణిని దూషిస్తూ మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్లు జగిత్యాల రూరల్ మండలాధ్యక్షుడు నలువాల తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, రాజన్న, జిల్లా కోశాధికారి దశరథ్‌రెడ్డి, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, పవన్‌సింగ్, గంగరాజం, భానుప్రియ, తదితరులున్నారు.